# ప్రసాద్ స్కీంలో బాసరకు దక్కని చోటు

కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందలేదా..?



దక్షిణ భారతదేశంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంను కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న ప్రసాద్ స్కీంలో బాసర ఆలయంకు తాజాగా చోటు దక్కకపో వడంపై భక్తులు, స్థానికులు మండిపడుతు న్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రసాద్ స్కీం కింద ఆయా రాష్ట్రాల్లో పురాతన,చరిత్రకలిగిన ఆలయంలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలతో కేంద్రప్రభుత్వం నిధులను మంజూరు చేస్తుంది.

*- ప్రభాతసమాచారం, ముథోల్*


# ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ సోమవారం | 18 నవంబర్ 2024 | ■ 6 పేజీలు




## హడలెత్తిస్తున్న బాహుబలి

6లో







కొన్ని రోజులుగా హడలెత్తిస్తున్న పెద్దపులి ఆదిలాబాద్ జిల్లాలోకి ప్రవేశించింది. శనివారం రాత్రి ఉట్నూర్ మండలంలోని వంకతుమ్మలో జంగు అనే రైతు ఎద్దుపై దాడి చేసింది. ఆదివారం పెద్ద గంగాపూర్ గ్రామ అటవీ ప్రాంతం నుండి లక్షిటిపేట వాగు ప్రాంతాన్ని అనుసరిస్తూ నాగపూర్, భీమనాయక్ తండా, చాందూరి, రాజులగుడ గ్రామ సమీపంలో తిరుగుతూ గిరిజన రైతుకు చెందిన ఎద్దుపై దాడి చేసింది. అక్కడి నుండి నార్నూర్ మండల సరిహద్దులో పులి వెళ్లినట్లు ఫారెస్ట్ అధికారులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. వారం రోజుల క్రితం మహబూబ్ ఘాట్లపై కనిపించిన పులి ఆదివారం ఉట్నూర్ మండలంలో అడుగుపెట్టింది. ఈ విషయం తెలుసుకున్న డీఎఫ్ఓ ప్రశాంత్ బాజీ రావ్ పాటిల్, ఉట్నూర్ డిప్యూటీ ఎస్ఆర్వో శిలానంద్, సిరిచెల్మ, ఉట్నూర్, ఇంద్రవెల్లి అటవీ అధికారులు సిబ్బందితో కలసి పులి పులి పాదముద్రలు పరిశీలించారు. పులి సంచారంపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

*- ప్రభాతసమాచారం, ఉట్నూర్*

- మహారాష్ట్రలోని బోర్ అడవుల నుంచి జిల్లాలో అడుగు పెట్టిన పులి
- అది బాహుబలి పులేనని నిర్ధారించిన 'మహా' అటవీ శాఖ..
- వారం రోజుల నుంచి హల్ చల్
- ఉట్నూర్ మండలంలోకి పులి ఇన్..
- శనివారం రాత్రి వంకతుమ్మ, రాజులగూడలో పశువులపై దాడి
- భయాందోళనలో గ్రామీణ ప్రజలు
- పులి పాదముద్రల సేకరణ..
- అప్రమత్తంగా ఉండాలి : డీఎఫ్ఓ
- పులి దానంతట అదే వెళ్లిపోతుందని హాని తల పెట్టవద్దని కోరుతున్న అటవీ అధికారులు

### బాహుబలి పులే..

*జిల్లాలో సంచరిస్తున్న పులి బాహుబలి పులిగా అటవీ శాఖ అధికారులు గుర్తించారు. మహారాష్ట్రలోని యావత్మల్ జిల్లా బోర్ అడవుల నుంచి వచ్చినట్లు నిర్ధారించారు. మహారాష్ట్ర అధికారులు కూడా ధ్రువీకరించినట్లు సమాచారం.*



### దాగుడుమూతల పులి.. ఒక్కచోట ఉండదే..

నాటు పడవలలో ప్రయాణం..

## భక్తుల ప్రాణాలతో చెలగాటం

బాసర గోదావరి ఘాట్ ఏ నాటు పడవలు భక్తుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయి. ఎటువంటి లైసెన్సులు, సేఫ్టీ లేకుండా గోదావరిలో 100కు పైగా నాటు పడవలు నడిపిస్తున్నారు. ఒక్క బోట్లో దాదాపు 30 మందికి పైగా కూర్చోపెట్టి వారి ఒక్కొకరి వద్ద రూ.100 వసూలు చేసి జేబులు గుళ్ల చేస్తున్నారు. తాజాగా భక్తుల ఇక్కట్లు దృష్టిలో పెట్టుకొని జిల్లా కలెక్టర్ బాసర గోదావరి ఘాటును సందర్శించి స్థానిక ఎమ్మార్వోకు సూచనలు ఇచ్చారు. బోట్ నడిపే వాళ్ళు లైఫ్ జాకెట్లు, డబ్బులు వసూలు వ్యవహారం గురించి సూచిక బోర్డు ఏర్పాటు చేయాలని ఎమ్మార్వోను ఆదేశించారు.

2లో



బాసర గోదావరిలో బోట్లో పరిమితిమికి మించి కూర్చోపెట్టి భక్తులను గోదావరి నదిలో తిప్పుతున్న దృశ్యం

## సరిహద్దుపై నిఘా

- ఎన్నికల నేపథ్యంలో సరిహద్దులో తనిఖీలు..
- మహా సరిహద్దులో ప్రత్యేక బలగాలతో నిఘా
- నగదు, మద్యం తరలింపుపై ప్రత్యేక నజర్..
- స్వయంగా పర్యవేక్షిస్తున్న ఉమ్మడి జిల్లా ఎస్పీలు



మహారాష్ట్రలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ఎన్నికల నియమావళిలో బాగంగా ఏర్పాటు చేసిన సిర్పల్లి అంతరాష్ట్ర చెక్ పోస్ట్‌ను ఆదివారం జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆకస్మికంగా సందర్శించి చెక్ పోస్ట్‌లో సిబ్బంది తనిఖీల విధులను పరిశీలించారు.

6లో

ఉమ్మడి జిల్లాలో ప్రశాంతంగా

## గ్రూప్-3 పరీక్షలు

- ఆదిలాబాద్‌లో తొలి రోజు 6,612మంది అభ్యర్థులు హాజరు
- పరీక్షా కేంద్రాలను పరీక్షలించిన కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ
- నిర్మల్ జిల్లాలో 4710 మంది అభ్యర్థులు హాజరు
- పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ అభిలాష అభినవ్
- మంచిర్యాల జిల్లాలో 8304 మంది అభ్యర్థులు హాజరు
- పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ కుమార్ దీపక్

టీజీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్- 3 పరీక్ష ఉమ్మడి జిల్లాలో తొలిరోజు ప్రశాంత వాతావరణంలో జరిగింది. గ్రూప్-3 కోసం సంసిద్ధం అవుతున్న అభ్యర్థులు ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న పరీక్షకు సంబంధిత అధికార యంత్రాంగం పూర్తి ఏర్పాట్లు చేశారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులను కల్పించేలా తగు చర్యలు తీసుకున్నారు. టీజీపీఎస్సీ ద్వారా జరుగుతున్న పరీక్ష నిర్వహణపై కలెక్టర్లు మాట్లాడుతూ.. పరీక్ష సమయంలో ఏలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలన్నారు. అభ్యర్థులను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరమే పరీక్ష కేంద్రంలోకి వెళ్లేలా చూడాలన్నారు. గత కొన్ని రోజులుగా ప్రత్యేక దృష్టిసారించారు. అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ దిశా నిర్దేశం చేశారు. ఆయా జిల్లాల ఎస్పీలు భద్రత పరంగా సమావేశాలు నిర్వహించి సిబ్బందికి దిశ నిర్దేశం చేశారు.



### దొడ్డుకు ఆకుపచ్చ.. సన్నాలకు ఎరుపు..!

5లో



## నాటు పడవలలో ప్రయాణం
# భక్తుల ప్రాణాలతో చెలగాటం

- గోదావరి ఘాటుకు అడ్డంగా బోట్లు..
- అస్తికలు గోదావరిలో కలపడానికి రూ.2000
- నిబంధనలు అతిక్రమిస్తే బోటు సీజ్ చేయండి..
- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్
- ఘాట్‌ల వద్ద సూచిక బోర్డు ఏర్పాటు చేయండి
- బాసర ఎమ్మార్వో పవన్ చంద్రకు కలెక్టర్ ఆదేశం..

**బాసర, నవంబర్ 17 (ప్రభాత సమాచారం)**
బాసర గోదావరి ఘాట్ పై నాటు పడవలు భక్తుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయి. ఎటువంటి లైసెన్సులు, సేఫ్టీ లేకుండా బాసర గోదావరిలో దాదాపు 100కు పైగా నాటు పడవలు నడిపిస్తున్నారు. ఒక్క బొట్లో దాదాపు 30 మందికి పైగా కూర్చోపెట్టి వారి ఒక్కొకరి వద్ద 100 రూపాయలు వసూలు చేసి జేబులు గుళ్ళ చేస్తున్నారు. తాజాగా భక్తుల ఇక్కట్లు దృష్టిలో పెట్టుకొని జిల్లా కలెక్టర్ శనివారం బాసర గోదావరి ఘాటును సందర్శించి స్థానిక ఎమ్మార్వోకు తగిన సూచనలు ఇచ్చారు. బోట్ నడిపే వాళ్ళు లైఫ్ జాకెట్లు, డబ్బులు వసూలు వ్యవహారం గురించి సూచిక బోర్డు ఏర్పాటు చేసి రిజిస్టర్ కంప్లైంట్ నెంబర్ను అక్కడ పెట్టాలని, భక్తుల వద్ద డబ్బులు డిమాండ్ చేస్తే ఆ నెంబర్ కు కంప్లైంట్ చేయవలసిందిగా కలెక్టర్ ఎమ్మార్వోకు బోర్డు ఏర్పాటు చేయమని సూచించారు. అయితే కార్తీక మాసం సందర్భంగా భక్తులు బాసర గోదావరికి వేలాదిగా తరలి వస్తుండడంతో వారి డిమాండ్ మరింత పెరిగింది. భక్తులు గోదావరి పుణ్య జలాన్ని ఇంటికి తీసుకు వెళ్లడానికి బాటిల్లో గంగమ్మ తల్లిని నింపి ఇవ్వడానికి ఒక్కొక్కరి వద్ద దాదాపు 200 రూపాయలు అడుగుతున్నారని భక్తులు వాపోతున్నారు. ఇష్టారీతిన బోటు నిర్వాహకులు వ్యవహరిస్తూ ఎటువంటి పర్మిషన్ లైసెన్సులు లేకుండా నాటు పడవలకు మిషన్లు అమర్చి అతివేగంగా వేగంగా పడవలు నడుపుతున్నారని భక్తులంటున్నారు.

**అస్తికలు గోదావరిలో కలపడానికి రూ.2000..**
చనిపోయిన వారి అస్థికలను పుణ్యనదిలో కలపడానికి దూర, సుదూర ప్రాంతాల నుండి భక్తులు బాసరకు వస్తుంటారు. గోదావరి ఘాట్ వద్ద పిండ ప్రదాన పూజల అనంతరం గోదావరిలో నిమజ్జనం చేయడానికి ఒక్కొక్కరి వద్ద దాదాపు 2000 రూపాయలు డిమాండ్ చేస్తున్నారు నాటు పడవల నిర్వాహకులు. ఇందుకుగాను తమ సంఘం సభ్యులు సంవత్సరంలో కొన్ని రోజులు అస్థికలను కలపడానికి మాత్రమే సమయం కేటాయించుకుంటారు. ఒకరోజు దాదాపు 50 మంది తమ పూర్వీకుల అస్థికలను గోదావరిలో కలపడానికి బాసర వస్తుంటారు. దీన్ని బట్టి ఒక రోజు వారి కలెక్షన్ ఎంత మట్టుకు అవుతుందో ఎన్ని లక్షల సంపాదన భక్తుల వద్ద నుండి దోచుకుంటున్నారో అర్థమవుతుంది.

**గోదావరి ఘాటుకు అడ్డంగా బోట్లు..**
భక్తులు పుణ్యస్నానాలు చేయడానికి గోదావరి చేరుకున్న తర్వాత ఇక్కడ స్నానం చేయడానికి గాడి వద్ద వెళ్తే అక్కడ అడ్డంగా బోట్లు ఉండడం చూసి ఎక్కడ స్నానం చేయాలో అర్థం కాక మొదటి ఘాట్ నుండి తిరిగి వెళ్ళిపోతున్నారు. ఇలా అడ్డంగా బోర్డులను పెట్టవద్దని కలెక్టర్ మేడం స్వయంగా సూచించినా పట్టించుకున్న పాపాన పోలేదు బోటు నిర్వాహకులు. నాటుపడాల నిర్వాహకులకు కట్టడి చేసి తగిన విధంగా సూచనలు బోర్డులు ఏర్పాటు చేసి భక్తులను ఇక్కట్లకు గురి చేస్తే కంప్లైంట్ చేయడానికి నెంబర్ను కేటాయించవలసిందిగా భక్తులు కోరుతున్నారు.

**నిబంధనలు అతిక్రమిస్తే బోటు సీజ్ చేయండి కలెక్టర్..**
బాసర గోదావరి భక్తుల సేఫ్టీ విషయంలో రాజీపడిన, లైసెన్సు లేకుండా బోట్ నడిపి భక్తుల ప్రాణాలతో చెలగాటమాడి నిబంధనలను అధిగమిస్తే సంబంధిత బోట్లను సీజ్ చేయాలని కలెక్టర్ తెలిపారు. శనివారం గోదావరి ఘాట్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్ అభినవ అభినయ్ అక్కడే ఉన్న స్థానిక ఎమ్మార్వో పవన్ చంద్రకు సూచించారు.

**సూచిక బోర్డు ఏర్పాటు చేసి సూచనలు ఇస్తాం బాసర ఎమ్మార్వో పవన్ చంద్ర..**
కలెక్టర్ సూచించిన విధంగా పడవలు పడిపే వారితో సమావేశం ఏర్పాటు చేసి సూచనలు ఇస్తాం. త్వరలో సూచికలతో కూడిన ఒక బోర్డు ను ఏర్పాటు చేసి నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకొని, బోట్లను సీజ్ చేస్తాం.

## మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి



**బోథ్, నవంబర్ 17 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ రాష్ట్ర బీసీ వెల్ఫేర్ శాఖ, ఆర్టీసీ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను బోథ్‌కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మెరుగు భోజన్న మంత్రి నివాసంలో కలిసి విద్యార్థులకు త్వరితగతిన స్కాలర్షిప్స్ అందించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందించారు. మంత్రికి పూల భోకే అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## వర్గీకరణ అమలు చేయాలి




**ఆదిలాబాద్, నవంబర్ 17 (ప్రభాత సమాచారం)**
ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినా కూడా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తామని మాట ఇచ్చి తప్పడం వలన మాదిగ ఉపకులాలకు రావలసిన ఎస్సీ రిజర్వేషన్ ఫలాలు అందక ఉద్యోగ విద్య రంగంలో తీవ్ర నష్టం జరుగుతుందని మాదిగ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షులు మంద దేవేంద్ర ప్రసాద్ అన్నారు. శాసనసభలో ఇచ్చిన మాటకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా వెంటనే ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని బీసీ సంఘ భవనంలో మాదిగ ఉద్యోగుల జిల్లా ప్రధాన కార్యదర్శి బడుగు గంగయ్య మాదిగ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మాదిగ ఉపకులాల ఉద్యోగుల సదస్సులో రాష్ట్ర అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేబర్తి యాదగిరి మాట్లాడుతూ.. 30 సంవత్సరాలలో ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న ఎస్సీ వర్గీకరణను అమలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరమన్నారు. ఇకనైనా వర్గీకరణ అమలు చేసి న్యాయం చేయాలన్నారు.

# ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

## ధర్మ సమాజ్ పార్టీ డిమాండ్



**బోథ్, నవంబర్ 17 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ రాష్ట్రంలోని పేదల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉండాలని వారి అభివృద్ధికి గ్యారంటీ పథకాలను అమలు చేయాలని డీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షుడు గణేష్ మహరాజ్ డిమాండ్ చేశారు. బోథ్ మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని సౌకర్యాలను కల్పించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని మెజారిటీ ప్రజలైనటువంటి 90 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ ప్రజలందరికీ నాణ్యమైన ఉచిత విద్యా వైద్యం, అర్హులందరికీ భూమి ఇల్లు మరియు ఉపాధిని కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రజలందరికీ ప్రభుత్వం భారత రాజ్యాంగం ద్వారా అందించాల్సిన నాణ్యమైన విద్య వైద్యం అర్హులందరికీ ఉపాధి ,ఇల్లు మరియు భూమి అనే ఐదు గ్యారంటీలను తప్పకుండా అమలు చేయాలని అన్నారు. ప్రభుత్వం ఐదు గ్యారెంటీలను అమలు చేయకుండా ప్రజాధనాన్ని వివిధ అనవసరమైన పథకాలకు దుర్వినియోగం చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కమిటి సభ్యులు వెంకటేష్, బోథ్ మండల డీఎస్పీ అధ్యక్షులు గణేష్, ఉపాధ్యక్షులు పెందూరు జల్దేవ్ నామోడే గజానంద్,కలిగేటి ప్రవీణ్, కుందూరు సుధాకర్, ప్రధాన కార్యదర్శి బిక్క రమేష్, కార్యదర్శి రాథోడ్ నరేందర్, సభ్యులు బిక్క రాకేష్ , జూకంటి ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**ఆసిఫాబాద్, నవంబర్ 17 (ప్రభాత సమాచారం)**
కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని బెజ్జూర్ మండల రైతు వేదిక ఆవరణలో మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ మండల కమిటి సమావేశం యూనియన్ మండల కమిటీ నాయకురాలు సునీత అధ్యక్షనతో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు కా వెలిశాల క్రిష్ణమాచారి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలపై జరుగుతున్న 2024 డిశెంబర్ 3న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు తెలంగాణ రాష్ట్రంలో మధ్యాహ్న భోజన పథకం కార్మికులంతా పాల్గొనాలని. ఛలో ఢిల్లీ నీ ఉద్దేశించి. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా తో పాటు రాష్ట్ర వ్యాపితంగా మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ జిల్లా మరియు మండల కమిటీల సమావేశాలు ఏర్పాటు చేసుకొని ఢిల్లీకి వెళ్ళుటకు సన్నద్ధం కావాలని విజ్ఞప్తి చేశారు. మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు 45వ కార్మిక సదస్సు నిర్ణయం ప్రకారం మధ్యాహ్న భోజన కార్మికులను కార్మికులుగా గుర్తించి, కనీస వేతనం రూ.26,000/-లు ఇవ్వాలనీ. 12 నెలలకు వేతనాలు ఇవ్వాలనీ. మెనూ చార్జీలు ఒక్కొక్క విద్యార్థికి కనీసం రూ.20/-లు ఇవ్వాలనీ. జాతీయ నూతన విద్యా విధానం-2020ని రద్దు చేయాలనీ. కార్మికుల ఉద్యోగాల నుండి తొలగించకూడదు. తొలగించబడిన కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలనీ. వయస్సు పైబడి రిటైర్ అవుతున్న కార్మికులందరికీ రూ.3 లక్షలు రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలనీ. 12వ తరగతి వరకు ఉన్న పిల్లలందరినీ మధ్యాహ్న భోజన పథకం క్రింద కవర్ చేయాలనీ. మధ్యాహ్న భోజన పథకంలో కార్పొరేట్, స్వచ్ఛంద సంస్థలు మరియు కేంద్రీకృత వంటశాలను రద్దు చేయాలనీ. పథకం ప్రైవేటీకరణ ఆపాలనీ. గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలనీ. ఇతర హక్కుల సాధనకై ఛలో ఢిల్లీ నీ రాష్ట్రంలో ఉన్న మధ్యాహ్న భోజన పథకం కార్మికులంతా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు భాయక్క సువర్ణ, ఉపాధ్యక్షులు, విజయ, శాంత , యూనియన్ మండల నాయకులు పద్మా, గంగుబాయి, లక్ష్మీ, సువర్ణ ఇతరులు పాల్గొన్నారు.





## మహారాష్ట్రలో వచ్చేది
# కాంగ్రెస్ ప్రభుత్వమే

**భైంసా, నవంబర్ 17 (ప్రభాత సమాచారం)**
ఈనెల 20వ తేదీన జరిగే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచేది కాంగ్రెస్ తో జత కట్టిన కూటమేనని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం నాందేడ్ జిల్లా ధర్మాబాద్ రోడ్ షోలో హాజరై మాట్లాడారు. తుపాకి తూటాలకు ఎదురెల్లి స్వతంత్ర్యం సాధించి పెట్టింది గాంధీ కుటుంబమేనని, దేశ సమగ్రత, కీర్తిని కాపాడిన ఘనత కాంగ్రెస్‌దని అన్నారు. 75 సంవత్సరాల్లో కాంగ్రెస్ పేదలకి ఇందిరమ్మ ఇండ్లు లాంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమలు చేపట్టిందని తెలిపారు. మహారాష్ట్రలో మహా వికాస్ ఆగాడి కూటమిని గెలిపిస్తే తెలంగాణలో అమలవుతున్న ఆరు గ్యారెంటీ పథకాలను పక్కా అమలు చేసి తీరుతామని అన్నారు. దివంగత శివసేన అధిపతి, మరాఠా యోధుడు చత్రపతి శివాజీ, రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ కన్నకలలు నెరవేర్చేందుకు కాంగ్రెస్ కూటమి ముందుంటుందన్నారు. ముందుగా అనుకున్నట్టు కాంగ్రెస్ నయగావ్ అసెంబ్లీ అభ్యర్థిగా డాక్టర్ మినల్ పాటిల్ కథ్ గాన్ కర్ రోడ్డు షో ప్రచార కార్యక్రమానికి రాష్ట్ర సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి హాజరు కావాల్సి ఉండగా హెలికాప్టర్ ఎగరడానికి బీజేపీ ఇబ్బంది పెట్టిన కారణంగా హాజరు కాలేకపోయారని చెప్పారు. ఈ రోడ్డు షో చత్రపతి శివాజీ చౌక్ నుండి నయాముండే (గంజ్), సాయిబాబా చౌక్, నరేందర్ చౌక్, నటరాజ్ టాకీస్ వరకు సాగింది. ఈ రోడ్డు షోకి రేవంత్ రెడ్డి వస్తున్నారని సమీప తెలంగాణ సరిహద్దు గ్రామాల ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు ముందుగా హాజరుకాగా చివరి క్షణంలో రారని తెలుసుకొని నిరాశ చెందారు. అయితే గెలిచాక ధర్మబాదు వచ్చి దావత్ చేసుకుందామని రేవంత్ తెలిపినట్టు పోటీ అభ్యర్థి మినల్ పాటిల్ ప్రజలకు తెలిపారు.

## ఆదిలాబాద్‌లో తొలిరోజు

# గ్రూప్-3 పరీక్ష ప్రశాంతం

### పరీక్షా కేంద్రాలను తనిఖి చేసిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా





**ఆదిలాబాద్, నవంబర్ 17 (ప్రభాత సమాచారం)**
టీజీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్ 3 పరీక్షా జిల్లాలో తొలిరోజు ప్రశాంత వాతావరణంలో జరిగింది. గ్రూప్ 3 కోసం సంసిద్ధం అవుతున్న అభ్యర్థులు ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న పరీక్షకు సంబంధిత అధికార యంత్రాంగం పూర్తి ఏర్పాట్లు చేశారు. అభ్యర్థులకు జిల్లా వ్యాప్తంగా 29 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులను కల్పించేలా తగు చర్యలు తీసుకున్నారు. టీజీపీఎస్సీ ద్వార జరుగుతున్న పరీక్ష నిర్వహణపై ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పరీక్ష సమయంలో ఏలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతించకూడదని అభ్యర్థులను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరమే పరీక్ష కేంద్రంలోకి వెళ్లేలా చూడాలన్నారు. గత కొన్ని రోజులుగా ప్రత్యేక దృష్టి సారించారు. అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ దిశా నిర్దేశం చేశారు.జిల్లా ఎస్పీ గౌస్ ఆలం సైతం భద్రత పరంగా చర్యలు సమావేశాలు నిర్వహించి సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు.

**పరీక్షకు భారీగా గైర్హాజరైన విద్యార్థులు..**
ఆదివారం మొదటి పేపర్ ఉదయం 10 గంటల నుండి 12.30 నిమిషాల వరకు రెండవ పేపర్ మధ్యాహ్నం 3 గంటల నుండి 5.30 నిమిషాల వరకు కొనసాగింది. ఉదయం జరిగిన పేపర్ 1 పరీక్షకు మొత్తం 10255 మంది విద్యార్థుకు గానూ 6612 మంది విద్యార్థులు హాజరు కాగా 3643 మంది గైర్హాజరయ్యారు. అలాగే మధ్యాహ్నం జరిగిన పేపర్-2 పరీక్షకు 6581 మంది హాజరు కాగా 3674 మంది గైర్హాజరయ్యారు. అర్ధగంట ముందే గేట్లు మూసివేస్తామన్న నిబంధన అమల్లో ఉన్న నేపథ్యంలో అభ్యర్థులు గంట ముందుగానే కేంద్రాల వద్దకు చేరుకున్నారు.

**భద్రత నడుమ జరిగిన పరీక్ష...**
ఉదయం 8.30 నిమిషాల నుండి అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిలోనికి అనుమతించారు. ఎలాంటి పరికరాలను, వస్తువులను లోనికి అనుమతించలేదు. కాగా పరీక్ష కేంద్రాల వద్ద ఎక్కడ ఎటువంటి అవాంచనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. కేంద్రాల వద్ద భారిగేట్లు ఏర్పాటు చేసి 144 సెక్షన్ విధించారు. కేంద్రాల్లో పాటించవలసిన నియమ నిబంధనలపై అభ్యర్థులకు హాల్ టికెట్లపై స్పష్టమైన సూచనలు జారి చేశారు. అలాగే 163 బీఎస్ఎన్ఎస్ సెక్షన్ అమలులో ఉంచగా జిరాక్స్ షాపులు మూసిఉంచారు.

**పరీక్ష కేంద్రాలను సందర్శించిన కలెక్టర్, ఎస్పీ**
జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ రాజర్షి షాతో పాటు ఎస్పీ గౌస్ ఆలం పలు పరీక్ష కేంద్రాలను సందర్శించారు. ఎప్పటికపుడు పరిస్థితులను పర్యవేక్షిస్తూ సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. రూమ్ రూమ్ ను సందర్శిస్తూ సిబ్బందిని, అభ్యర్థులతో మాట్లాడారు. అలాగే కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తున్న పొలిసు అధికారులు, సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా చూడాలని సూచించారు.

**పరీక్షకు దూరమైన 15 మందికి పైగా విద్యార్థులు..**
జిల్లాలో జరిగిన గ్రూప్-3 పరీక్షకు 15 మందికి పైగా దూరమయ్యారు. ఉదయం 9.30 నిమిషాలకు గేట్లు మూతపడిన అనంతరం పలువురు లోకల్, నాన్ లోకల్ విద్యార్థులు కేంద్రాలకు చేరుకున్నారు. దింతో లోపలికి పంపమని వెడుకున్నప్పటికి అధికారులు నిరాకరించారు. పట్టణంలోని నలంద కళాశాల పరీక్ష కేంద్రానికి ఎనిమిది మంది విద్యార్థులు ఆలస్యంగా వచ్చారు. ఆ సమయానికే కలెక్టర్ రావడంతో విద్యార్థులు లోపలికి పంపించమని వేడుకున్నారు. రూల్స్ ప్రకారం పంపడం కుదరదని కలెక్టర్ చెప్పారు. దింతో విద్యార్థులు చేసేదేమీ లేక నిరాశతో కన్నీరు పెట్టుకొని వెనుదిరిగారు. ఇతర పరీక్ష కేంద్రాల నుండి పలువురు ఆలస్యంగా చేరుకున్నారు. కొందరు పొంతన లేని కారణాలు చెప్పారు. ఆలస్యంగా రావడంలో లోకల్ విద్యార్థులే ఉండడం గమనార్హం.

## అనారోగ్యంతో హెడ్ కానిస్టేబుల్ మృతి

**ఆసిఫాబాద్, నవంబర్ 17 (ప్రభాత సమాచారం)**



కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఇస్గాం పోలీస్ స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న బషీరుద్దీన్ ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. 1990లో ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో సివిల్ కానిస్టేబుల్‌గా భర్తీఅయిన బషిరుద్దీన్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలోని అనేక పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిం చారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందారు. అంత్యక్రియల కోంస ఆయన పార్థివదేహాన్ని స్వగ్రామమైన నాగర్‌కర్నూల్ జిల్లాకు తరలించా రు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి కుటుంబ సభ్యులకు పోలీస్ శాఖ అండగా ఉంటుందన్నారు. అంత్యక్రియల కోసం తక్షణ సహాయం కింద రూపాయాలు 20, 000 అందజేశారు. పోలీస్ శాఖ నుండి అందవలసిన అన్ని రకాల బెనిఫిట్స్‌ను కుటుంబ సభ్యులకు అందజేస్తామన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే మహారాష్ట్ర అభివృద్ధి సాధ్యం

- మాజీ మంత్రి జితేందర్ శివాజీ రావ్ మోగేను భారీ మెజార్టీతో గెలిపించాలి
- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**వర్ని (మహారాష్ట్ర), నవంబర్ 17 (ప్రభాత సమాచారం)**
మహారాష్ట్ర రాష్ట్రం అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. ఆదివారం యవత్ మాల్ జిల్లా వర్ని నియోజవర్గంలో ఏఐసీసీ జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఆదేశాల మేరకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు బిజెపి నాయకులు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి జరగాలంటే అది కాంగ్రెస్ పార్టీ వల్లే సాధ్యమవుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పేదే చేస్తుందని చేసేదే చెప్తుందని అన్నారు. మాజీ మంత్రి జితేందర్ శివాజీ రావ్ మోగే కు హస్తం గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి మాటకు కట్టుబడి ఉంటుందని అన్నారు. మహారాష్ట్రలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తే ఇచ్చిన ప్రతి హామీను నెరవేరుస్తామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,నెలకు 3వేల రూపాయలు,3లక్షల రుణమాఫీ చేస్తామని,యువకులకు 4వేల రూపాయలు, కులగణన చేసి రిజర్వేషన్ లను పెంచుతామని అన్నారు. 25లక్షల ఆరోగ్య భీమా ఇస్తామని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 6 గ్యారంటీలను పక్కగా అమలు చేస్తూ ప్రజలకు అందేలా చర్యలు చేపడుతుందన్నారు. మహారాష్ట్రలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తే ఇచ్చిన మాట ప్రకారం ప్రతి హామీని పక్కగా అమలు చేస్తుందన్నారు.బిజెపి దేశంలో కుల మతాల మధ్య చిచ్చు పెడుతుందని అన్నారు. భారత రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్రలు పన్నుతుందని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని రక్షించే పార్టీ కాంగ్రెస్ అన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి జితేందర్ శివాజీరావ్ మోగే పాల్గొన్నారు.



## ఉత్సాహంగా చెస్ ఎంపిక పోటీలు

**ఆదిలాబాద్, నవంబర్ 17 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని ఓ ప్రయివేటు పాఠశాలలో జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన అండర్- 9, 13 బాల బాలికల జిల్లా స్థాయి చెస్ ఎంపిక పోటీలు ఉత్సాహంగా సాగాయి. పోటీల్లో ఉమ్మడి జిల్లాకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. పోటీల్లో విజేతలైన బాలబాలికలకు జిల్లా గిరిజన క్రీడల అధికారి పార్థసారథి ముఖ్య అతిథిగా హాజరై పాఠశాల డైరెక్టర్ ఆమీరుద్దీన్‌తో కలిసి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చదరంగం జ్ఞాపక శక్తిని పెంచడంతో పాటు, విపత్కర పరిస్థితులలో నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని పెంపొందిస్తుందని అన్నారు. మేధస్సును పెంచే చదరంగాన్ని ప్రతి ఒక్కరూ ఆడాలని సూచించారు. పోటీల ఆర్గనైజర్ ఎన్. స్వామి మాట్లాడుతూ స్థాయిలో ఎంపికైన బాల బాలికలు రాష్ట్ర స్థాయి పోటీలకు పంపబడతారన్నారు. వైస్ ప్రిన్సిపల్ సోమేశ్వర రావు, పిఈటి కృష్ణ చైతన్య, నాందేవ్, సారంగపాణి పాల్గొన్నారు.

## గ్రూప్-3 పరీక్షా కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ

**ఆసిఫాబాద్, నవంబర్ 17 (ప్రభాత సమాచారం)**
పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల జంకాపూర్ మరియు సెయింట్ మేరీస్ స్కూల్ తదితర పరీక్ష కేంద్రాలను జిల్లా ఎస్పీ క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష కేంద్రాల వద్ద ఏర్పాటుచేసిన పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్ల గురించి, పరీక్ష అనంతరం ఎగ్జామ్స్ ఓఎంఆర్ జవాబు షీట్స్ స్ట్రాంగ్ రూమ్ తరలింపు గురించి పోలీస్ అధికారులకు సిబ్బందికి సూచనలు, సలహాలు చేశారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరుగుతున్నట్టు తెలిపారు.




## కూటమి మోసాలను నమ్మవద్దు..



**ముథోల్, నవంబర్ 17 (ప్రభాత సమాచారం)**
కాంగ్రెస్ కూటమి మోసాలను నమ్మవద్దని మహారాష్ట్ర అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం వర్ధ ఎమ్మెల్యే అభ్యర్థి పంకజ్ బోయర్‌కు మద్దతుగా నిర్వహించిన భారీ బహిరంగ సభలో మాజీ కేంద్రమంత్రి స్మృతి ఇరానీతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా.. బహిరంగ సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలు నమ్మవద్దని అక్కడి ప్రజలను కోరారు. తెలంగాణలో ఇచ్చిన వాగ్దానాలను ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ నెరవేర్చడం లేదని అన్నారు. బీజేపీ కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వానికి మద్దతు తెలిపాలని అన్నారు. బిజెపి సర్కార్ మహారాష్ట్రలో రావడం ఖాయమని స్పష్టం చేశారు.





# ప్రసాద్ స్కీంలో బాసరకు దక్కని చోటు

**- కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందలేదా..? - ఇప్పటికే గత ప్రభుత్వం మంజూరు చేసిన కోట్లాది నిధులు వెనక్కి..**
**- ప్రసాద్ స్కీంలో బాసర ఆలయానికి చోటు దక్కకపోవడంతో భక్తుల నిరాశ**

**ముధోల్, నవంబర్ 17 (ప్రభాత సమాచారం)**
దక్షిణ భారతదేశంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంను కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న ప్రసాద్ స్కీంలో బాసర ఆలయంకు తాజాగా చోటు దక్కకపోవడంపై భక్తులు, స్థానికులు మండిపడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రసాద్ స్కీం కింద ఆయా రాష్ట్రాల్లో పురాతన,చరిత్రకలిగిన ఆలయంలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలతో కేంద్రప్రభుత్వం నిధులను మంజూరు చేస్తుంది. ఈనిధులను ముందుగానే జిల్లా కలెక్టర్ వద్ద నిధులను అందుబాటులో ఉంచుతారు. ఈ నిధుల తో ఆలయ అభివృద్ధి, భక్తులకు సౌకర్యాలను ఏర్పాటు చేస్తారు. అయితే ఈ స్కీం కింద తెలంగాణలో కేవలం జోగులాంబ, రామప్ప రామలింగేశ్వర, భద్రాచలం ఆలయంలకు కేంద్ర ప్రభుత్వం 143కోట్లు మంజూరు చేసింది. అయితే ఇందులో బాసర ఆలయం లేకపోవడం పై బిన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఆదిలాబాద్ పార్లమెంటు ఎంపి నగేష్, ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ బిజెపి పార్టీకి చెందినవారు. అయితే బాసర ఆలయంకు కేంద్ర ప్రభుత్వం నిధులు తెస్తానని గతంలో వారు తెలిపారు. త్వరలో బాసర ఆలయం ప్రసాద్ స్కీం కుఎంపిక అవుతుందని స్థానిక బిజెపి నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అయితే ప్రసాద్ స్కీంలో బాసర ఆలయం ఎంపిక కాకపోవడంతో కేంద్ర ప్రభుత్వంకు ప్రతిపాదనలు అందలేకపోవటం వల్లే బాసర ఆలయం ఎంపిక కాలేదని పలువురు ఆరోపిస్తున్నారు.

ఇప్పటికే గత ప్రభుత్వం మంజూరు చేసిన కోట్లాది నిధులు వెనక్కి వేళ్ళటంపై కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. నిధులను వెంటనే బాసర ఆలయంకు కేటాయించాలని కోరారు. ఇంకా నిధులు ఆలయంకు రాలేదని తెలుస్తోంది. తాజాగా కేంద్ర ప్రభుత్వం ప్రసాద్ స్కీంలో బాసర ఆలయంకు చోటు లేకపోవడంతో భక్తులకు, స్థానికులకు, నిరాశ మిగిలింది. ఇకనైనా కేంద్ర ప్రభుత్వం ప్రసాద్ స్కీం లో బాసర ఆలయం కు మళ్ళీ చోటు దక్కుతుందో లేదో వేచి చూడాలి మరి..!

# ఇంటింటి సర్వేను పక్కాగా చేపట్టాలి

## సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా..



**కాగజ్‌నగర్, నవంబర్ 17 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇంటింటి సర్వేను పక్కాగా చేపట్టాలని సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా అన్నారు. ఆదివారం పట్టణంలో చేపడుతున్న సర్వేలను ఆమె పరిశీలించారు. అనంతరం ఏర్పాటు ఆమె మాట్లాడుతూ ఇంటింటి సర్వే వివరాలను పక్కాగా నమోదు చేయాలన్నారు. ఎలాంటి తప్పులు దొర్లకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కిరణ్, సిబ్బంది పాల్గొన్నారు.

# కవులు సామాజిక స్పృహ కలిగిన రచనలు చేయాలి

**ఆసిఫాబాద్, నవంబర్ 17 (ప్రభాత సమాచారం)**
కవులు సామాజిక స్పృహ కలిగిన రచనలు చేయాలని జిల్లా ప్రభుత్వ పరీక్షల కమిషనర్ మిర్యాల ఉదయ్‌బాబు అన్నారు. ఆదివారం జిల్లాకేంద్రంలోని కేంద్ర గ్రంథాలయంలో 57వ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని జిలా కేంద్రానికి చెందిన ఉపాధ్యాయుడు, కవి ధర్మపురి వెంకటేశ్వర్లు రచించిన వసుధా శతకం పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కవులు తమ కవితలు, రచనలు ముందు తరాలకు ఆదర్శంగా ఉండే విధంగా రచించాలని సూచించారు. మంచి రచనలు రచించిన కవులు పాఠకుల మదిలో చిరస్థాయిగా ఉంటారన్నారు. కార్యక్రమంలో కవులు రమేష్, సత్య నారాయణ, నారాయణమూర్తి, రేవితి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, రాజయ్య, రాధాకృష్ణచారి, శ్రీనివాస్, రాజయ్య, ఇషాక్, శ్రీదేవి, సవిత పెంటయ్య, శీలత, చరణ్‌సాకేత్, సాయివివేక్, అమర్‌బీన్ హైమద్ పాల్గొన్నారు.



# సినిమా రంగంలో శిక్షణకు అవకాశం

**ఆదిలాబాద్, నవంబర్ 17 (ప్రభాత సమాచారం)**
న్యాక్ హైదరాబాద్ లో సినిమా టెక్నాలజీ, సాఫ్ట్ వేర్ కోర్స్ లలో శిక్షణ కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఉమ్మడి జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ నాగేంద్రం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు శిక్షణ కాల పరిమితి 3 నెలలు ఉంటుందని దీనికి ఫీజు రూ.35000 ఉంటుందని పేర్కొన్నారు. సినిమా టోగ్రాఫి, సౌండ్ రికార్డింగ్, వీడియో మేకింగ్, ప్రొడక్షన్ మేనేజమెంట్ కోర్సులలో శిక్షణ ఉంటుందని వివరించారు. వివరాలకు 9866 565156, 6281444199 సంప్రదించాలన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి

**బెల్లంపల్లి, నవంబర్ 17 (ప్రభాత సమాచారం)**
ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే వినోద్ అన్నారు. వంద పడకల ఆసుపత్రిలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉచిత వైద్య శిబిరంలో వెయ్యి మంది పాల్గొన్నారని, ఇందులో వంద మందికి కంటి ఆపరేషన్ లు చేయించగా మరో 200 మందికి కళ్లద్దాలను పంపిణీ చేశామన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో వైద్య శిబిరాలను నిర్వహిస్తామన్నారు. రైతులు, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తానన్నారు. ఎమ్మెల్యే సతీమణి రమాదేవి, కూతురు వర్షతో కలిసి కళ్లద్దాలను పంపిణీ చేశారు.

# మాట ఇస్తే కట్టుబడి ఉంటా



**లక్షెట్టిపేట, నవంబర్ 17 (ప్రభాత సమాచారం)**
తాను ఏదైనా మాట ఇస్తే కట్టుబడి పనిచేస్తానని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు స్పష్టం చేశారు. లక్షెట్టిపేట విశ్రాంతి భవనం ఆవరణలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం అమ్మితే వారం రోజుల్లో డబ్బులు ఖాతాల్లో జమ అవుతాయన్నారు. యాసంగి వరి సాగుకు రైతులు సిద్ధం కావాలని, సాగుకు సరిపడ నీరందించేలా చర్యలు తీసుకుంటా మన్నారు. గత ప్రభుత్వ హయాంలో కొనుగోలు కేంద్రాల్లో ఎన్నో అవకతవకలు జరిగినా స్పందించని బీజేపీ నాయకులు ఇప్పుడు కొనుగోలు కేంద్రాల చుట్టూ తిరుగుతూ రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఎద్దేవాచేశారు.

అభివృద్ధి పనులను అడ్డుకుంటే ఎంతటి వారినైనా వదిలిపెట్టమని హెచ్చరించారు. రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. బీఆర్‌ఎస్ నాయకులు వారి ప్రభుత్వ హయాంలో ప్రజలను దోచుకున్నారన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానన్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలి

**కాసిపేట, నవంబర్ 17 (ప్రభాత సమాచారం)**
ధర్మారావు పేట యాదవ సంఘానికి కమ్యూనిటీ హాలు మంజూరు చేయాలని ఆదివారం ఎమ్మెల్యే వినో ద్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు. నాయకులు ముత్యాల రాజమొగిలి మాట్లాడుతూ ధర్మారావుపేటలో అత్యధికంగా యాదవ సామాజిక వర్గానికి చెందిన వారు ఉన్నారన్నారు. కమ్యూనిటీ హాలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. చిలువేరు రమేష్, పవయ్య, కొమురయ్య, భీమయ్య, పాల్గొన్నారు. అర్హులైన వారందరూ కల్యాణలక్ష్మీ పథకాన్ని వినియోగించుకోవాలని ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. రైతు వేదిక వద్ద భీమిని, కన్నెపల్లి మండలాలకు చెందిన లబ్ధిదారులకు చెక్కు లను అందజేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేసే పథకాలు ప్రతీ ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. భీమిని, కన్నెపల్లి మండల అధ్య క్షులు గాధం లక్ష్మీనారాయణ, రామాంజనేయులు, సీని యర్ నాయకులు నర్సింగరావు, నాయకులు రవిందర్ రావు, మహేశ్వర్ గౌడ్, సతీష్, జగదీష్ పాల్గొన్నారు.

# కుమ్రంభీం జిల్లాలో ప్రశాంతంగా గ్రూప్-3 పరీక్షలు

## జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే...

**ఆసిఫాబాద్, నవంబర్ 17 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో ఈ నెల 17, 18 తేదీలలో జరగనున్న గ్రూప్-3 పరీక్షలలో భాగంగా ఆదివారం జరిగిన మొదటి రోజు పరీక్ష ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. ఆదివారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలోని సెయింట్ మేరీ పాఠశాల, వివేకానంద డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షల నిర్వహణలో భాగంగా అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 18 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, త్రాగునీరు, వెలుతురు, ఫ్యాన్లు ఉండేలా చర్యలు తీసుకోవడం జరిగిందని, సి.సి. కెమెరాల ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో ముఖ్య పర్యవేక్షకులు, శాఖ అధికారుల సమన్వయంతో పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవడం జరిగిందని, ఇలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. అభ్యర్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు వ్రాసే విధంగా అధికారుల



సమన్వయంతో చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. మొదటిరోజు పేపర్-1, 2 పరీక్షలు పూర్తి అయిన తర్వాత సంబంధిత పత్రాలను బందోబస్తు మధ్య స్ట్రాంగ్ రూమ్ కు తరలించడం జరిగిందని తెలిపారు. ఈనెల 18వ తేదీన ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు జరగనున్న పేపర్-3 పరీక్షను పకడ్బందీగా నిర్వహించే విధంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య పర్యవేక్షకులు, శాఖ అధికారులు, పరిశీలకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల జిల్లాలో ప్రశాంతంగా గ్రూప్- 3 పరీక్ష

## పరీక్షా కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ కుమార్ దీపక్, డీసీపీ

**మంచిర్యాల, నవంబర్ 17 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో ఆదివారం గ్రూప్ 3 పరీక్ష ప్రశాంతంగా జరిగింది. పరీక్ష కేంద్రాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటలకు పేపర్ 1, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్ 2 పరీక్ష జరిగింది. ఉదయం పేపర్ 1కు 15,038 మంది అభ్యర్థులకుగాను 8304 మంది హాజరు కాగా 6734 మంది గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం పేప రు 2కు 15038 మందికి 8246 మంది హాజరు కాగా 6792 మంది గైర్హాజరయ్యారు. మొత్తం 55 శాతం నమోదైంది. డీసీపీ భాస్కర్ ఆధ్వర్యంలో సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది పరీక్ష కేంద్రాల బందో బస్తు నిర్వహించారు. పరీక్ష కేంద్రాల్లో తాగునీరు, వైద్యం తదితర సౌకర్యాలు కల్పించారు. సోమ వారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటలకు పరీక్ష జరగనుంది.

**పరీక్షా కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్, డీసీపీ**

మొదటి రోజు గ్రూప్ 3 పరీక్ష ప్రశాంత వాతా వరణంలో సజావుగా జరిగిందని కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. ఆది వారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రతిభ



జూనియర్ కళాశాల, శ్రీచైతన్య పాశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరీక్ష నిర్వహణకు 48 కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. పరీక్ష నోడల్ అధికారి, పోలీ సు నోడల్ అధికారి, రీజియన్ కోఆర్డినేటర్లతోపాటు ప్రతీ పరీక్ష కేం ద్రానికి ముఖ్య పర్యవేక్షకులు, ఇన్విజి లేటర్లను నియమించామన్నారు. పరీక్ష కేంద్రంలో వైద్య, పోలీసు సిబ్బందిని నియమించామన్నారు. హాల్ టికెట్ వెరిఫికేన్‌కు మహిళ సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. పట్టణం లోని ఆర్‌బీహెచ్‌వీ పాఠశాల, సివి రామన్ డిగ్రీ కళాశాల, నస్పూ ర్‌లోని ఆక్స్‌ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలల్లో ఏర్పాటు చేసిన గ్రూప్-3 పరీక్షాకేంద్రాలను డీసీపీ భాస్కర్ పరిశీ లించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుం డా పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందో బస్తు ఏర్పాట్లు, పరీక్ష అనంతరం ఎగ్జామ్స్ షీట్స్ స్ట్రాంగ్ రూమ్‌కు తరలిం పుపై అధికారులకు, సిబ్బందికి డీసీపీ సూచనలు చేశారు. నస్పూర్‌లోని జిల్లా పరిషత్ పాఠశాల తీగల్ పహాడ్, సింగరేణి పాలిటెక్నిక్ కళాశాల, సింగరేణి హైస్కూల్, మార్టిన్స్ గ్రామర్ స్కూల్, ఆక్స్‌ఫర్డ్ పాఠశాలల్లో నిర్వహిం చిన గ్రూప్-3 పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. ఆలస్యంగా పరీక్ష కేంద్రానికి చేరు కున్న పలువురు అభ్యర్థులకు అధికా రులు లోపలికి అనుమతించలేదు. పరీక్ష కేంద్రాల వద్ద భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాలను మం చిర్యాల డీసీపీ భాస్కర్ అధికారులతో కలిసి పర్యవేక్షించారు. మందమర్రిలో గ్రూప్ 3 పరీక్ష ప్రశాంతంగా జరిగింది. అభ్య ర్థులు పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకున్నారు. పట్టణం లో 7 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. 2 వేల మందికి పైగా అభ్యర్థులు హాజరయ్యారు. పరీక్ష కేంద్రాలను సీఐ శశిధర్‌రెడ్డి తనిఖీ చేశారు. కార్మెట్ హైస్కూల్ పరీక్ష కేంద్రం వద్ద ఎస్ఐ రాజశేఖర్ బందోబస్తు నిర్వహించారు.

## సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



**వేమనపల్లి, నవంబర్ 17 (ప్రభాత సమాచారం)**
రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గడ్డం వినోద్‌వెంకటస్వామి పేర్కొన్నారు. ఆదివారం నీల్వాయి, గొర్లపల్లి గ్రామాల్లో ఎస్‌డీఎఫ్ నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులను ప్రారంభించారు. అనంతరం వేమనపల్లి ఎంపీడీవో కార్యాలయంలో 40 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ చెక్కులను అంద జేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం పథకాలను అమలు చేస్తుందని, వీటిని గ్రామాల్లోని అర్హులకు అందేలా స్థానిక నాయకులు, కార్యకర్తలు చూడాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. సీఎం రేవం త్‌రెడ్డి పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెం దుతుందన్నారు. కులగణన సర్వేకు ప్రజలు సహకరిం చాలన్నారు. ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి, మాజీ జెడ్పీ టీసీఆర్. సంతోష్‌కు మార్, పార్టీ మండల అధ్యక్షుడు సాబీర్ ఆలీ, మాజీ సర్పంచు గాలి మధు, కాంగ్రెస్ నాయ కులు పూర్ణచంద్రరెడ్డి, తిరుపతిరెడ్డి, మధుసూ దన్, రెవెన్యూ సిబ్బంది, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ తల్లి ఆలయంలో పూజలు

**దండేపల్లి, నవంబర్ 17 (ప్రభాత సమాచారం)**
కోర్విచెల్మలో నిర్మించిన రేణుక ఎల్లమ్మతల్లి ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపన ఆదివారం నిర్వహించారు. ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు హాజరై పూజలు చేశారు. ఆలయ కమిటీ నిర్వాహకులు ఎమ్మెల్యేను సన్మానిం చారు. కోర్విచెల్మ గ్రామానికి చెందిన కొండగొర్ల మల్ల య్య ఇల్లు ఆదివారం అగ్ని ప్రమాదంతో కాలిపో యింది. ఎమ్మెల్యే బాధిత కుటుంబం ఇంటికి వెళ్లి వారిని పరామర్శించారు. ఇంది రమ్మ ఇల్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చి రూ.10వేల ఆర్థికసాయం అందించారు. ఏఎంసీ చైర్మన్ దాసరి ప్రేమ్‌చందు, పార్టీ అధ్యక్షుడు అక్కల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ గడ్డం శ్రీనివాస్, నాయకులు గడ్డం త్రిమూర్తి, ముద్దసాని వేణు, ముత్తె వెంకటేష్, ముత్యాల శ్రీనివాస్, ముత్తె రాజన్న, ఆకుల రాజేందర్, సత్యం, కమలాకర్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

### నిర్మల్ జిల్లాలో
## పగడ్బందీగా గ్రూప్-3 పరీక్షలు



పరీక్ష కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, నవంబర్ 17 (ప్రభాత సమాచారం)**
టీజీపీఎస్సీ గ్రూప్-3 పరీక్షలను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. ఆదివారం నిర్మల్ పట్ట ణంలోని చాణక్య, సెన్ థామస్ పాఠశాలల కేంద్రాలలో గ్రూప్-3 పరీక్షలను ఆమె ఆకస్మికంగా సందర్శించి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. అనంతరం అధికా రులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మా ట్లాడుతూ, పరీక్ష సమయంలో ఏలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతించ కూడదని అభ్యర్థులను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరమే పరీక్ష కేంద్రంలోకి వెళ్లేలా చూడాలన్నారు. మొదటిరోజు ఉదయం జరిగిన గ్రూప్-3, పేపర్-1 పరీక్షకు జిల్లా కేంద్రం లోని 24 పరీక్ష కేంద్రాల్లో 8124 అభ్యర్థులకు గాను 4710 మంది అభ్యర్థులు పరీక్షకు(57.98) హాజరయ్యారని, 3414 మంది అభ్యర్థులు గైరాజరయ్యారని కలెక్టర్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని వాసవి, రవి, విన్నర్స్ హై స్కూల్, ప్రభుత్వ జూని యర్ కళాశాల కేంద్రాలలో గ్రూప్-3 పరీక్షలను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేసిన అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ పరిశీలించారు. కలెక్టర్ వెంట డిపార్ట్మెంట్ అధికారి రాథోడ్ సుదర్శన్, పట్టణ తహసీల్దార్ రాజు పాల్గొన్నారు.

### జలాభిషేకానికి
## తరలిన భీమన్న గజాలు



**మామడ, నవంబర్ 17 (ప్రభాత సమాచారం)**
మండలంలోని పొన్కల్, అనంతపేట గ్రామాల్లోని భీమన్న దేవాలయలు జాతరకు ముస్తాబవుతు న్నాయి. విద్యుత్ దీపాలతో సర్వంగ సుందరంగా అలంక రించారు.. ఆది వారం భీమన్న గజాలను గ్రామంలో ఇం టింటికి ఊరే గింపుగా తీసుకువెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. అనం తరం సమీపంలోని గోదావరి నదికి భీమన్న గజాలను తరలించి, జలాభిషేకం నిర్వహించి, కొండపై ప్రతిష్ఠిం చారు. సోమవారం జాతర నిర్వహిస్తున్నట్లు ఆలయ, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. జాతర పురస్కరించుకొని అనంతపేట గ్రా మంలోని భీమన్న దేవాలయం వద్ద అగ్నిగుండం ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తుంది. ఈ కార్యక్రమంలో విడిసి సభ్యులు, నాయకులు, యువకులు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## దొడ్డుకు ఆకుపచ్చ.. సన్నాలకు ఎరుపు..!

### రంగుతో కూడిన తాడుతో కుట్టాలనే ప్రభుత్వం నిబంధన
### తొందరగా గుర్తుపట్టేలా ప్రయత్నం

**ముథోల్, నవంబర్ 17 (ప్రభాత సమాచారం)**
దొడ్డు రకం వడ్ల బస్తాను ఆకుపచ్చ రంగుతో.. సన్న రకం వడ్ల బస్తాను ఎరుపు రంగు కూడిన తాడుతో (సుతిల్ దారం) కుట్టాలి...!! ఈ మాటలు విన్నవారికి విచిత్రమే అనిపిస్తుంది. ఆకుపచ్చ రంగు ఏమిటి..? ఎరుపు రంగు తాడు ఏమిటి.?? అనే ప్రశ్నలు తలెత్తుతాయి.కానీ ఇవన్నీ నిజమే...!!! కొను గోలు కేంద్రాలలో ధాన్యం తూకం అయ్యాక బస్తాలను ఈ రకం రంగుతో కూడిన తాడుతో (సుతిల్ తాడుతో) కుట్టాలనే నిబంధనను రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ నుంచి అమలులోకి తెచ్చింది. అంతేకాకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు కూడా అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఎందుకంటే దొడ్డు, సన్న రకాలకు చెందిన వడ్ల బస్తా లను సులువుగా గుర్తించడానికి ఈ నిర్ణయం తీసుకుంది. ము ఖ్యంగా ఈ ఏడాది దొడ్డు రకం వడ్లను మినహాయిస్తే కేవలం సన్న రకం వడ్లకు మాత్రమే మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ ఇస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ లెక్కన రాష్ట్ర వ్యాప్తంగా దొడ్డు, సన్న రకం వడ్ల కొనుగోలు కేంద్రాలను వేరువేరుగా తెరిచింది. చాలా ప్రాంతాలలో తొలుత దొడ్డు రకం వడ్ల పంట రైతు చేతికి వస్తుండడంతో దీనికి సంబం ధించి (దొడ్డు రకం) కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యా యి. అనంతరం క్రమక్రమంగా సన్న వడ్ల కొనుగోలు కేంద్రా లు తెరుచుకోబడ్డాయి. ఈ లెక్కన చాలా ప్రాంతాలలో దొడ్డు, సన్న రకం వడ్ల కేంద్రాలు అన్ని ప్రాంతాలలో కాకుండా కేవలం నిర్ణయించిన ప్రదేశాలలో మాత్రమే వేరువేరుగా తెరుచుకోబడ్డాయి. నిర్మల్ జిల్లా ముథోల్ నియోజకవకర్గం కుభీర్ మండలంలో కేవలం దొడ్డు రకం కొనుగోలు కేంద్రం మాత్రమే తెరుచుకోగా అక్కడి రైతులు సన్న వడ్లను అమ్ముకో వడానికి పక్కనే ఉన్న దాదాపు 3కి.మీ దూరంలో ఉన్న ప్రాం తానికి రావాల్సి ఉంటుంది. అలాగే గతంలో మూడు, నాలు గు గ్రామాలను కలిపి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు కాగా ఈసారి అలాంటిది జరగలేదు. ఈ లెక్కన అనే క ప్రాంతాలలో వేరువేరుగా కేంద్రాలు ఏర్పాటు అయ్యాయి. ఇక తూకమైన బస్తాలను దొడ్డు, సన్న రకాలుగా గుర్తించ డానికి అధి కారులు కొత్త నిబంధనలు తీసుకొచ్చారు. సన్న రకం వడ్ల బస్తాని ఎరుపు రంగుతో, దొడ్డు రకం వడ్ల బస్తాను ఆకుపచ్చ రంగుతో కూడిన సుతిల్ తాడుతో హమాలీలు కుట్టాల్సి ఉంటుంది. ఎరుపు, ఆకుపచ్చ రంగుతో ఉన్న సుతిల్ తాడు కోసం రైతాంగం పడరాని పాట్లు పడుతోంది. ఇలాంటి రంగు ఉన్న తాళ్లు కేవలం ప్రధాన ప్రాంతాలలో మాత్రమే లభిస్తాయి. ఈ లెక్కన రైతాంగం వాటిని భైంసా, నిర్మల్, నిజామాబాద్ తదితర సుదూర ప్రాంతాలకు అతి కష్టంపై ఉరుకులు పరుగులతో వెళ్లి తెచ్చుకుంటుంది. కొన్ని కేంద్రాలలో నైతే నిర్వాహకులే ఎరుపు, ఆకుపచ్చ రంగుతో కూడిన సుతిల్ తాడును తీసుకొచ్చి రైతులకు అమ్ముతున్నారు. ప్రతీ గ్రామంలో రైతాంగం దొడ్డుతోపాటు సన్న రకం వడ్లను సాగు చేసింది. అయితే కొన్ని కేంద్రాలు ఏర్పాటయ్యాయి. సన్న రకం, మరికొన్ని ప్రాంతాలలో దొడ్డు రకం కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవడానికి ఇబ్బందులు పడుతున్నారు.



# హడలెత్తిస్తున్న బాహుబలి

- మహారాష్ట్రలోని బోర్ అడవుల నుంచి జిల్లాలో అడుగు పెట్టిన పులి
- అది బాహుబలి పులేనని నిర్ధారించిన 'మహా' అటవీ శాఖ..
- వారం రోజుల నుంచి హల్ చల్ ■ ఉట్నూర్ మండలంలోకి పులి ఇన్..
- శనివారం రాత్రి వంకతుమ్మ, రాజులగూడలో పశువులపై దాడి ■ భయాందోళనలో గ్రామీణ ప్రజలు
- పులి పాదముద్రల సేకరణ... ■ అప్రమత్తంగా ఉండాలి : డీఎఫ్ఓ
- పులి దానంతట అదే వెళ్లిపోతుందని హాని తల పెట్టవద్దని కోరుతున్న అటవీ అధికారులు



**ఉట్నూర్, నవంబర్ 17 (ప్రభాత సమాచారం)**
కొన్ని రోజులుగా హడలెత్తిస్తున్న పెద్దపులి ఆదిలాబాద్ జిల్లాలోకి ప్రవేశించింది. శనివారం రాత్రి ఉట్నూర్ మండలంలోని వంకతుమ్మలో జంగు అనే రైతు ఎదుపై దాడి చేసింది. ఆదివారం పెద్ద గంగాపూర్ గ్రామ అటవీ ప్రాంతం నుండి లక్షిటిపేట వాగు ప్రాంతాన్ని అనుసరిస్తూ నాగపూర్, చీమనాయక్ తండా, చాందూరి, రాజులగుడ గ్రామ సమీపంలో తిరుగుతూ గిరిజన రైతుకు చెందిన ఎద్దుపై దాడి చేసింది. అక్కడి నుండి నార్నూర్ మండల సరిహద్దులో పులి వెళ్లినట్లు ఫారెస్ట్ అధికారులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. వారం రోజుల క్రితం మహబూబ్ ఘాట్లపై కనిపించిన పులి ఆదివారం ఉట్నూర్ మండలంలో అడుగు పెట్టింది. పులి సంచారంతో గ్రామీణ ప్రజలు భయ కంపితులుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న డీఎఫ్ఎ ప్రశాంత్ బాజీ రావ్ పాటిల్, ఉట్నూర్ డిప్యూటీ ఎస్ఆర్వో శిలానంద్, సిరిచెల్మ, ఉట్నూర్, ఇంద్రవెల్లి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్లు, అధికారులు స్వామి, గోపాల్ సింగ్, సంతోష్, ప్రేం సింగ్, సిబ్బందితో కలసి పులి తిరిగిన ప్రాంతంలో వెళ్లి పులి పాదముద్రలు పరిశీలించారు. పులి సంచారంపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డీఎఫ్ఎ సూచించారు. పులి అక్కడి నుంచి వెళ్ళి రాజులగూడలోని కుమ్ర ఆనంద్ రావు రైతు యొక్క ఎద్దు పై దాడి చేసి గాయపర్చింది. చాందూరి మీదుగా గుంజల, మహాగవ్, గుండాల, గొట్టి ప్రాంతం నుంచి చీచ్ ధరి వెళ్లే అవకాశం ఉందని భావిస్తున్నారు. పాదముద్రలు గుర్తించిన అధికారులు రైతులు అప్రమతంగా ఉండాలని పిలుపు నిచ్చారు. వ్యవసాయ పనులకు వెళ్లేందుకు ఒంటరిగా వెళ్లవద్దని పులి ఉందని సమాచారం తెలిస్తే వెంటనే అధికారులకు తెలియజేయాలన్నారు. మండలంలో పులి వచ్చిందని ఆ నోటా ఈ నోటా అందరికీ తెలియడం ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

### బాహుబలి పులే..

జిల్లాలో సంచరిస్తున్న పులి బాహుబలి పులిగా అటవీ అధికారులు గుర్తించారు. మహారాష్ట్రలోని యావత్మల్ జిల్లా బోర్ అడవుల నుంచి వచ్చినట్లు నిర్ధారించారు. మహా అటవీ అధికారులు ధ్రువీకరించారు.









### కళ్ళ ముందే ఎద్దుపై పులి దాడి చేసింది..

మధ్యాహ్నం పన్నెండు గంటలకు తాము పత్తి చేనులో పత్తి ఎరుతుండగా చేనులోనే బండి వద్ద ఉన్న ఎద్దు పై పులి దాడి చేసిందని రాజుల గుడాకు చెందిన రైతు కుమ్ర ఆనంద్ రావు తెలిపారు. పులి దాడి చేయగానే ఎద్దు ఆర్చిందని పక్కనున్న పశువులన్నీ పారిపోయాయని తాము కేకలు వేయడంతో పులి పారిపోయిందని అయన పేర్కొన్నారు.

*- కుమ్రఆనంద్ రావు రైతు -రాజుల గూడ*

# మహా సరిహద్దుల్లో ప్రత్యేక నిఘా

- ఎన్నికల నేపథ్యంలో సరిహద్దులో తనిఖీలు ■ మహా సరిహద్దులో ప్రత్యేక బలగాలతో నిఘా ■ నగదు, మద్యం తరలింపుపై ప్రత్యేక నజర్



**సారంగాపూర్, నవంబర్ 17 (ప్రభాత సమాచారం)**
మహారాష్ట్రలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ఎన్నికల నియమావళిలో బాగంగా ఏర్పాటు చేసిన సిర్పల్లి అంతరాష్ట్ర చెక్ పోస్ట్‌ను ఆదివారం జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆకస్మికంగా సందర్శించి చెక్ పోస్ట్‌లలో సిబ్బంది తనిఖీల విధులను పరిశీలించారు. అందులో భాగంగనే అయా చెక్ పోస్ట్ లలో ఇప్పటికీ వరకు సీజ్ చేసిన నగదు, లీక్కర్, ఇతర వస్తువుల వివరాలను చెక్ పోస్ట్ అధికారులు ఎస్పీ కీ వివారించారు. ఈ సంధర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..ఎన్నికలలో ప్రజలను ప్రభావితం చేయడానికి డబ్బు,మద్యం ఇతర సామాగ్రి చెరవేయటాన్ని చెక్ పోస్టుల ద్వారా వివిధ శాఖల సమన్వయంతో పగడ్బందీగా తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. మహారాష్ట్ర నుండి మన రాష్ట్రంలోకి తిరిగే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టి తనిఖీల సమయంలో వీడియోగ్రఫీ తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో ఎస్పీ వెంట స్థానిక ఎస్ఐ శ్రీకాంత్, చెక్ పోస్ట్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# సల్లంగా చూడు.. పోచమ్మ తల్లి..

## ఉత్తరవాహిని గోదావరి నీటితో అమ్మవారికి జలాభిషేకం

**కోటపల్లి, నవంబర్ 17 (ప్రభాత సమాచారం)**
కోటపల్లి మండలం జనగామ గ్రామంలో మధునం పోచమ్మ జాతర మూడు రోజుల పాటు అంగరంగా వైభవంగా నిర్వహించారు. మొదటి రోజున అమ్మవారిని ఉత్తర వాహిని గోదావరికి తీసుకువచ్చి జలాభి షేకం చేశారు. రెండో రోజు అమ్మవారి రథోత్సవ కార్యక్ర మం భక్తులు భక్తి శ్రద్దలతో ఘనంగా నిర్వహించారు. మూడో రోజు పోచమ్మ తల్లికి చుట్టూ పక్కల గ్రామాల ప్రజలతో పాటుగా పరిసర సరి హద్దు ప్రాంతం మహా రాష్ట్ర నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు పోస్తూ పట్నాలు వేస్తూ సల్లగా చూడు పోచమ్మ తల్లి అంటూ మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి ఆలయం మొత్తం జనసంద్రంగా మారింది. జాతరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కోటపల్లి ఎస్ఐ రాజేందర్ భారీ ఏర్పాట్లు చేశారు.

# మెడికల్ కోర్సులకు అడ్మిషన్లు

**ఆసిఫాబాద్, నవంబర్ 17 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో పారా మెడికల్ కోర్సులలో అడ్మిషన్లు తీసుకోవడం జరుగుతుందని ప్రభుత్వ వైద్య కళా శాల ప్రిన్సిపల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో పారా మెడికల్ కోర్సు లైన డి.ఎం.ఎల్.టి.లో 30 సీట్లు, డి.ఎం. సి.జి.లో 30 సీట్లు ఉన్నాయని, ఇంటర్మీడి యట్‌లో బి.పి.సి. పూర్తి చేసిన వారికి ప్రాధా న్యత ఉంటుందని, ఎం.పి.సి గ్రూపుల వారికి అవకాశం కల్పించడం జరుగుతుందని తెలి పారు. ఈ నెల 20వ తేదీ లోగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో దరఖా స్తు చేసుకోవాలని, 25న ఎంపిక ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుందని, డిసెంబర్ 2వ తేదీ నుండి తరగతులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. అభ్యర్థులు 1వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ధ్రువపత్రాలు, బోనఫైడ్స్, కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, ఫోటో దరఖాస్తు ఫా రంతో దరఖాస్తు చేసుకోవాలని, రూ.100 చెల్లించాలని తెలిపారు. దరఖాస్తు ఫారంను ఆన్‌లైన్‌లో పొందవచ్చన్నారు.